# Review of Vindhiya's CUPID'S ALARMS AND OTHER STORIES in Telugu by *ksheera saagaram* in JAGATI edited by Malathi Chandur (From Issue No:630, January 2009)

1950లో New York Herald Tribune, భారతీయ భాషలలో 'కథానికల పోటీ' నిర్వహించింది. మన తెలుగులో పాలగుమ్మి పద్మరాజు 'పడవ ప్రయాణం ' కథకి ప్రైజు వచ్చింది. అలాగే తమిళంలో వింధ్యకి 'కాదల్ ఇదయం ' కి (ప్రేమ హృదయం) ప్రైజు వచ్చింది. Herald Tribune ఎంపిక చేసి, బహుమతి అందజేసిన కథని ప్రఖ్యాత తమిళ వారపత్రిక ' కల్కి ' 1951 ఆగస్టులో ప్రచురించింది. ఈ పుస్తక ముఖచిత్రం, ఆనాటి ' కల్కి ' లో కథకి వేయించిన illustration (బొమ్మ). ' వింధ్య ' కంటే పన్నెండేళ్ళు చిన్నవాడైన ఏండి (ఆనంద రంగన్) సుందరేసన్, తన అక్కగారి రచనలు నలుగురికి తెలియాలనే ఆకాంక్షతో ఆంగ్లానువాదానికి, ప్రచురణకి పూనుకున్నారు. వింధ్య (1927-1999) తన ఇరవయ్యో ఏట రాసిన కథను 'కలైమగళ్ ' పత్రికలో రాజం



కృష్ణన్ (1973 సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత) చల్లని ఊటిలో పచ్చని పసరిక మీద కూచుని చదివి ముగ్ధురాలయ్యారట. 'కథలు చెప్పడం, రాయడం స్త్రీలకి సహజంగా వస్తుంది; మానవ స్వభావంలోని ఔన్నత్య శిఖరాలు అందాల హరివిల్లులా చూపారీ వింధ్య' అని మెచ్చుకుంటారు - ఎనభైకి పైగా పుస్తకాలు రాసిన రాజం కృష్ణన్. 1947 నుంచి 1960 వరకు, ఆ మధ్య కాలంలో సుమారు ఒక వంద కథలు రాసిన ఈ రచయిత్రి, ఆ తరువాత మతమూ, పూజలూ వైపు మళ్ళి, కటక్ లో మురుగన్ దేవాలయ నిర్మాణానికి యథోచిత కృషి చేసారు. కథలంటూ రాయలేదు కాని రోజూ నిరాయకంగా డైరీ రాసుకొనేవారు - 1999 అక్టోబరు ఆరు దాకా - మరునాడు జీవిత ప్రకరణ ముగిసేవరకు. ఆ డైరీలన్నీ వారి కుటుంబ సంపదలుగా మిగిలి ఉన్నాయి.

వింధ్య అసలు పేరు ఇందిరా దేవి. 1920 నాటి మద్రాసు రాష్ట్ర Communal G.O. వల్ల, తిరుచునాపళ్ళికి చెందిన సుందరేసన్ (Brahmin, Math., M.A.) బరంపురంలో ఉద్యోగం వెతుక్కోవలసి వచ్చింది. ఏభై ఏళ్ళపాటు అక్కడే కాలేజిలో లెక్చరర్. బరంపురంలో పుట్టిన వింధ్య second language తెలుగు. పదిహేనవ ఏటు పెళ్ళయి, భర్త సుబ్రహ్మణ్యన్ (1919-2001) వెంట కటక్ వచ్చింది. తండ్రి mathematics professor, తను స్కూల్లో చదివిన భాష తెలుగు; కాని ఇంటికొచ్చే పత్రికలు,

ఇంట్లో మాట్లాడే తమిళంతో ఆ భాష నేర్చుకొని తమిళ పత్రికా ప్రపంచంలోను, అంతర్జాతీయంగాను అంతటి గుర్తింపు పొందడం సామాన్య విషయం కాదు.

ముప్పైమూడో ఏట ఇంత పేరు ప్రఖ్యాతులు వచ్చాక రాయడం ఎందుకు మానేసారు అని అడగ్గా, ఆ పదమూడేళ్ళూ ఏదో రాయాలనీ చెప్పాలనీ తపన ఉండేది, ఇప్పుడా తపన లేదు - అందువలన రాయడంలేదు - అన్నారామె స్థిరచిత్తంతో. అంత నిబ్బరంగా చెప్పగలవారెందరు?

ఆమె మొదటి కథ 'పార్వతి' 1947 ఆగస్టు ' కళై మగళ్ ' లోను, చివరి కథ 1959 మే 3 వ తేదీ 'ఆనంద వికటన్' లోను వెలుబడ్డాయి. వజ్రకాంతులు వెదజల్లే పది కథలున్నాయి. ఈ కథా సంకలనం లో. ఆంగ్లానువాదం చాలా సరళంగా ఉంది.

**********